సీ. జయభూరిరణభీమ ◆ జయవైభవోద్దామ,
జయఘనసుత్రామ ◆ జయసుధామ
జయవృత్రసంహార ◆ జయసింధుగంభీర,
జయసుగుణోదార ◆ జయసుధీర
జయమహోజ్వలరూప ◆ జయత్రివిష్టపభూప,
జయగతభవతాప ◆ జయకలాప
జయపాపనిర్మూల ◆ జయభక్తజనపాల,
జయకీర్తిగుణజాల ◆ జయసుశీల.

ఆ. వె. జయశచీకళత్ర ◆ జయమునినుతిపాత్ర
జయపవిత్రచరిత ◆ జయసుగాత్ర
జయసుధర్మలసిత ◆ జయదేవతాసేత
జయపురందరజయ ◆ జయబిడౌజ.

(అని నమస్కరించుచున్నది.)

ఇంద్రు-ఖేచరీ! నీ వెటనుండి వచ్చుచుంటివి?

మనో-దేవా! నేను ధరాతలంబునుండియే వచ్చుచున్నదానను.

ఇంద్రు. భూలోకమున నేమైన విశేషములు కలవా?

మనో-మహేంద్రా! వినుండు, క్షోణీతలంబునం గల సింహళద్వీపంబున నలకూబర జయంతవసంతులను రూపనియంత్రుండనంబగు నొకనరపాలతనూజుండు నిర్దయాత్ములచేఁ గారాగృహస్థాపితుండై యందు శారదాంబుదాంతర్గతుండగు యుడుపతి వడువునఁ దేజరిల్లుచున్నాఁడు.

[అంత పుష్పదంతుండు ప్రవేశించి,]

పుష్ప. ఆఁ! సుందరీ! ఏమని చెప్పుచున్నావు? (అనివగ ఖేదితో) శ్రీ దేవా! పురందరమహారాజా! నేనుగూడ భూలోకంబునఁ గ్రుమ్మరుచుండి వేఱొకచోట నొకవిచిత్రంబుఁ గంటి. విన్నవించెద నవధరింపుఁడు. దేవా! పాంచాలదేశంబున తేజోరాశియనందగు కన్యకాతిలకం బొండు గ్రాలుచున్నయది. అద్దాని

హృదయంబును గరఁగించి తదనుజ్ఞపై రాజకన్యాంతఃపురంబునకేగి రోహిణితో నానిజస్థితిరహస్యోచితంబుగఁ దెల్పెద. పిమ్మటనన్నియుఁ జక్కంబడు

మణి—తండ్రీ. నీవు పరమార్థదాయకంబగు సత్కార్యమునుఁ బూనియున్నవాఁడవు. అట్టి నీసదుద్యమంబున కంతరాయకంబుగ నేనేమియు ననఁజాల. కాని నీవు జాగ్రతఁ గలిగి యప్రమత్తుండవై ప్రవర్తిల్లవలయును సుమీ.

చిత్ర—తల్లీ! మంచిది. అటులనే సంచరించెద. కాని నేను వచ్చినసంగతి యేరికైనను దెలియకుండునటుల జాగ్రతపెట్టవలయునుసుండీ. నేను పోయివచ్చెద.

(అని చిత్రసేనుఁడు నిష్క్రమించుచున్నాఁడు)

మణి—ఆరాజకన్యకను విడిచిపెట్టి వచ్చిచాలాసేపైనది. నేను గూడశీఘ్రముగాఁ బోవలయును. సర్వకార్య సంధాయకుండవగు నోపరమేశ్వరా! సంకల్ప సంభవా! నాపుత్రుని ప్రయత్నంబును నిర్విఘ్నముగఁ గొనసాగఁజేయుము

(అని మణిమంజరినిష్క్రమించుచున్నది.)

(దక్షమహారాజును మంత్రియైన మారుతియుఁదిరుగాఁ బ్రవేశించుచున్నారు.)

దక్షు—మారుతీ, అపారమైన యీవిచార సాగరంబును దరియింప నెద్దియేని నొక యుపాయము దెల్పుము.

చ. అలయక దేహరోగమన ♦ నట్టిచికిత్సలొనర్చియుంటినిం
కలియనమ్రొక్కుకుంటి నర ♦ కేసరికెంతయుబత్తితోడనా
యలికుల వేశికూఁతునకి ♦ వన్నియువ్యర్థములయ్యెఁజేఁతలోఁ
గలిపినయట్లు మానసము ♦ కందికలంగెడు నేమిసేయుదుర్.

మంత్రిపుంగవా! నాకుమారీరత్నము నట్టిమిథ్యామనోభ్రాంతిచేత నే నవయు చుండెను. అయ్యో! ఈభ్రాంతిని నేనెట్లుఁ బోగొట్టఁగలిగెదనొకదా.

మారు—నృపశేఖరా! విచారపడినలాభమేమి? మానుషప్రయత్నములచేఁ జేయఁదగిన పనులన్నియు దేవరవారు చేయించుచునేయుంటిరి. అయినను, కార్యకారణ కర్తయైన పరమేశ్వరుని కటాక్షముండవలయు నేగాని లేనిచో మనుష్యమాత్రుల మగు మనవలన నేమియయ్యెడు? విారలూరక సంతాపించుటవలన సార్థకము లేదు. తగుప్రయత్నములు నింకను విసువక చేయించుచుండవలెను. మఱియు

సీ. వినుమీ రాటవరేణ్యా! మానవుఁడు స్వ • తంత్ర్యుఁ డస్వతంత్ర్యుండునై
తనమాయ నివ్విధ ద్రోయఁజాలఁడు తఁడు • త్రిస్థితివ్యాప్తినా
శనకృత్యాశ్రయుఁ డీశ్వరుం డతనిచే • సత్యంబుగాఁ దాను మో
హానిబద్ధుఁడయి కష్టసౌఖ్యభయమి • థ్యాభ్రాంతులం బొందెడుఁ

దేవా! రజస్తమోగుణంబులను పాశంబులచే బంధింపంబడి మనము ముక్కుత్రాటిచే పశువు మనుష్యులకు వశంబైన చందంబున నీశ్వరాజ్ఞాయత్తులమై ప్రవర్తించుచున్నారము, అంతియుకాని మఱొక స్వాతంత్ర్యంబు కలదే? అయినను మాయామోహితులమై యుండుటవలన "నోరుగాలిలో దీపము పెట్టి స్వామీ నీమహిమ జూపు" మనిన లాభము లేదనియోచించి దేవరవారి కుమారికారత్నంబునకు పైశాచికపుపీడ కలిగియుండెనేమోయని తలంచి మీయాజ్ఞగా భూతవైద్యుల నరయఁ దిరుగ చారులను బంపించియున్నాఁడను.

(అంతనొక ఫణిహారి ప్రవేశించి.)

ఫణి.—దేవా!

ఉ. భిక్షుఁడొ యక్షుఁడో వికృతి • వేషముఁ దాల్చి హజారమందుఁ దా
దక్షతఁ జూపఁ గుంకుమను • రక్తము మెత్తి విభూతిఁ బూసి రు
ద్రాక్షలపేరులెంతయు శి • రంబునఁ గంఠమునందు వేసెనో
రక్షక! భూతవైద్యుఁడట • రా మదిఁ గోరు మనుంచెనాజ్ఞనో.

దక్షు.—మంత్రిపుంగవా! వైద్యులనామంబునకొంతయు విసువు తోచుచున్నయది. ఇదివరకొంతమంది వైద్యులు జాలవైద్యశాస్త్రపాండిత్యం ప్రకటించుచు కుదిర్చెదమని పూని తుదకుఁ గుదర్చలేక తమ ప్రాణములం గోలుపోయిరి? కావున బలాత్కారముగ జీవహింసఁజేయుటయే కాని యింక నీవైద్యములతో ప్రయోజనమేమియు లేదని తలంచెద.

సూరు.—దేవా! అట్లననేల? ఏమహనీయుని ప్రభావమెట్టిదియో మన మెఱుఁగఁజాలము ఏ శ్రుట్టనే పాముండునో నో మనకుఁ దెలియవచ్చునా? దేవరవారి కఠినశాసనమును వినియుండియు దానిఫలము ననుభవించినవారిం గనియుండియు నిజమైన ప్రజ్ఞలేనివాఁ డిటుల సాహసించునే? మఱియు

ఉ. పోఁడిమి నల్పమానవులె • పూని యొనర్చెదు గొప్పకార్యముల్
వాఁడిమిఁ జూపనీతఁ డిటు • వచ్చెను లోనికి రా ననుజ్ఞ మీఁగా
రోఁడక యియ్యఁ గావలయు • నో నృప! యోడలు బండ్ల వచ్చు బం
డ్లోడల వచ్చునట్లనుట • యొప్పనె యెప్పటి కేది కల్గునో.

దత్తు—మారుతీ! అటులైన నా వైద్యుని మా యెదుటకు శీఘ్రంబ రప్పింపుము.

మారు—చిత్తము (అని కనుసంజ్ఞఁ జేయ ఫణిహారి నిష్క్రమించి వెంటనే వైద్యునితో తిరుగ ప్రవేశించుచున్నాఁడు)

వైద్యు—(రాజును సమీపించి యథోచితగౌరవంబులం జరిపి) మహారాజా! దేవరవారి కుమారీమణి లోకపీడ సోకనవిని నా భైషజ్య ప్రకర్షను ప్రభువులైన తమ యొద్దఁ జేటతెల్లంబుగ వెల్లడించి మీ దుహితృరత్నంబునకు సౌఖ్యమునుఁ గలుగఁజేసి మిమ్ము సంతోషపెట్టవలయునని యిచ్చవుట్టి వచ్చియున్నాఁడను దేవా! ఆజ్ఞ సెలవిండు.

దత్తు—ఓ భిషగ్వరా! మా శాసనంబు లన్నియు నీ వెఱుంగుదువా?

వైద్యు—చిత్తము దేవా! దేవరవారి శాసనంబులలో నే నెఱుంగని దొక్కటియును లేదు.

దత్తు—వైద్యుఁడా! ప్రాణహానిఁ దెచ్చెడు నీ పనిలోఁ బ్రవేశించు టెంతయు నాత్మహత్యకై పూనుటవంటిది. కేవలము శాకినీ పిశాచంబుచేఁ బట్టువడితివేని కీడువాటిల్లదు. కావున నీవు బాగుగ యోచించుకొనుము.

వైద్యు—మహారాజా! ఇట్టి ప్రాణోపద్రవకరంబైన పనిని నెరవేర్చుటకు నిజసత్త్వ మెఱుంగక యెవ్వఁడైన సాహసించునా? దేవరవారు కేవలము భూతదయాళుస్వరూపు లగుటచే నింత దూరము సెలవిచ్చుచున్నారు. కాని నా సామర్థ్యమునందు నాకు దృఢమైన నమ్మకము కలదు వినుండు.

చ. ఇలఁగల వైద్యశాస్త్రముల • నెల్లను నేర్చితి బ్రజ్ఞమీరని
రత్రిమతి నాటపద్వజన • మాన్యుఁడనై పలుసిల్లు దుంటి రో
గుల మును మున్న నొంచితినొ • కూరిమి సౌఖ్యము నందఁజేసి యు
జ్జ్వలతరకీర్తి మించితినిఁ • జాలప్రసిద్ధినిఁ జెందితి న్నృపా.

మఱియు.

మణి. తల్లీ. నీవిట్లుస్వప్న పురుషునికై పలవించిన నేమిలాభమే?
రోహి. ఓహో ! జననీ !

మోహనవృత్తము.

హా జననీ నా ♦ ప్రాణధనంబున్ ♦ హరియించినసా ♦ హసుఁడెవ్వఁడె ?
మణి. యో, రాజముఖీ యా ♦ రాటము దేలే ? ♦ రమణీమణిదు ♦ ర్భ్రమవీడగదే.
రోహి. నైజశరీరున్ ♦ నాధునిస్వ ♦ ప్నభవుండనుచున్ ♦ బలుకందగదు
మణి. అం, భోజదళాక్షీ ♦ పుష్పశరాఖున్ ♦ బురుషున్వరియిం ♦ పుము వేల్పొకనిన్.
వసు. సఖీ. ఏలనీవిట్లు దురంతవేదనలఁ గృశియించెదవు ?
రోహి, అయ్యో. ఏమనిచెప్పుదును ? (అనినిట్టూర్పు విడుచుచున్నది.)
మాధ. సఖులారా. ఈమనచెచ్చెలి విరహజ్వరంబుచేఁ బీడింపఁబడుచున్నది ఈమెకు శైత్యోపచారములను చేయవలసియున్నది. కావున, కలువరేకులను తామరతూండ్లను గొనిరండు. సఖీ, రోహిణీ, ఊరడిల్లుము. ఊరడిల్లుము.
రోహి- మ. అనుఁగున్నెచ్చెలులార! నిర్దయతన ♦ త్యంతంబు నాప్రాణనా
ధుని రాజాత్మజుఁడాచి, యేలనిటువా♦దుల్సేయ? మీపుంశమీ
రనుమానింపక లేనిచో మదనబా ♦ ణాగ్నిఁగా మెయిన్వ్రీడి వేఁ
జనిజనాంతరమంనునైననతనిఁగా ♦ సత్యంబుగాఁ గూడెదన్
వసు. సఖీ ! ఏలనీవిట్లు మాపై నిరాపనిందమోపెదవు ?

క. కలనాదకంఠి చూపం
గలమా కలలోనఁగనిన ♦ కాంతునిభువిలోఁ
గలనారులెల్ల నీవలెఁ
గలనామోదించి వెతలఁ ♦ గలఁగుదురె చెలీ !

రోహి. ఛీ. ఛీ. దురాత్ములారా. మీమొగముఁ జూడరాదు. నాయొద్దనుండిలేచిపొండు. (అనిత్రోసివేయుచున్నది.)
మణి. తల్లీ. లేనిపోని ఘాంతులందగులక • సంతసంబునఁదోడిపారలవలె మెలంగరాదటే.
చ. కలయగనెండమావులను ♦ గానగఁదోచెడునీరుసత్యమే ?
యలరెసునద్దపుందళుకు ♦ నందలిబింబమునిక్కవంబె ! ఆ

సుధా- ఓరోరితుచ్ఛరాక్షసాధములారా! తొలంగియుండుఁడు. మీరలంత్యకాల ప్రాప్తబలంబున నేగావలయు ద్రోహియగు రాజశేఖరుని ప్రోత్సాహంబున నన్నుఁ బట్టవచ్చితిరి. రఁడు మీమదమునదమదము చేసి యారాజాధముని పరాభవము పరిపూర్తిఁ గావించెద. అని పరలోకతి పైకిఁదీసిఝుళిపించుచున్నాఁడు)

లంబ- అరే. దురాత్మా. మాయెదుటఁగూడ కాలులరచుచుంటివిరా. రాజశేఖరునిఁ బరిభవించినందు కిదిగో ప్రతిఫలమును గలిగించెదము చూడుము. (అని గదతిప్పుచుదగ్గఱదీర్ఘకర్ణుండును శంబరుండును సుధాకరుని బలాత్కారముగఁ బట్టి చేతిలోని ఖడ్గమును పెఱికి బద్ధునిఁ జేసి తోడ్కొనిపోవుచున్నారు.)

రోహి-(మూర్ఛ తెలిసిలేచి భయోద్రేకచిత్తురాలై నలుదిక్కులువీక్షించి.)హా ! ప్రాణేశ్వరా! ప్రాణేశ్వరా!

ఉ. హాపిశితాశులార! యిటు ♦ లక్కటనిర్దయవృత్తిసాధునా
ప్రాపునుబాపఁ గానిరప ♦ రాధినిమోహనదివ్యమూర్తినే
పాపమెఱుంగనట్టిజన ♦ పాలతనూజునిఁబట్టనేలన
య్యో! పతిఁవీడిదోషినిమ ♦ హోద్ధతినఁకా దెగటార్పుఁడీదయఁగ.

ఓయాపన్నశరణ్యులగు సజ్జనులారా! నాప్రాణేశ్వరుని రక్షింపుఁడు.

సీ॥ ఘనులార! దివిజప ♦ కరులార ! వేగమే చేరి నానాధుర ♦ క్షింపరయ్య
తరులార! ఘనమహీ ♦ ధరులార! వేగమే చేరి నానాధుర ♦ క్షింపరయ్య
అళులార! శుకపికా ♦ వళులార! వేగమే చేరి నానాధుర ♦ క్షింపరయ్య
కరులార! హరులార! ♦ విరులార! వేగమే చేరి నానాధుర ♦ క్షింపరయ్య

తే. గీ. క్రూరులగురాక్షసులువాని ♦ ఘోరభంగిఁ
దోడికొనిపోవునయ్యయో ! ♦ వేడుమంటి
నార్తురాలను నామొర ♦ లాలకించి
చేరినానాధువేగర ♦ క్షింపరయ్య.

హా! ప్రాణేశ్వరా! మందభాగ్యురాలనగు నన్నానిందుట వలననేకదా నీకిట్టి యాపద సంభవించినది. ఈయాపద తొలఁగించి నన్ను రక్షింపసమర్థులెవరు కలిగెదరు. నిన్నెడబాసి నేనెట్లు ప్రాణముల నిలుప నేర్తు?

ఉ. ఎట్టితపంబుఁ జేసితినొ ♦ యెట్టివ్రతంబులుసల్పియుంటినో
పుట్టితిఁబెద్దనైతిని వి ♦ భూతినెసంగిటిఁగాని నేటికీ
నెట్టుఁగరానిబాధల ము ♦ నింగెదనంచెదనమ్మనైతి హా.
కట్టిడిమాయదైవమిటు ♦ గాసిలఁజేసెనునన్నుఁ గ్రూరుఁడై

రక్తదభల్లూకముల స్వాధింతుభయదా ♦ రణ్యంబు నేనిందుప
ముక్తదమందఁ జరియింతు వేఁటతమి నే ♦ ర్పుఁ జూపు వాటింపుచున్.

(అని నలుదిక్కులకు బాణంబులం బఱపి) సఖా! చూడుము.

ఉ. అల్లదె సింహమొక్కనిశి ♦ తాంబకసంహతిఁ గూలె. దుప్పులున్
భల్లుకముల్ వడిన్ గలయఁ ♦ బాఱెను భీతిని; నాదుతీవ్రమౌ
భల్లములంటుదాక శర ♦ భంబులు వ్యాఘ్రములంత మొుందెదుర్
డొల్లెడు నేదుపందులుప ♦ దున్ హరిణంబులు చూడు మెల్లెడన్.

[అంత సన్యాసి ప్రవేశించుచున్నాఁడు]

సన్యా-బలె! రాజకుమారా! నీవిలువిద్యా నిపుణత్వంబునకు మెచ్చితిని. క్షత్రియజాతుం డవైనందునకు నీక్షాత్రవంతమును నిండా ప్రకటించితివి వహ్వా!

చ. కడగివనంబునందిరుగు ♦ గంధగజంబులసింహపంక్తులన్
దడయక నీదు బాహుబల ♦ దర్పముఁ జూపి శరాగ్నికీలలన్
గెడపితివీవు వేడ్కఁ పులి ♦ కిన్ బులిపిల్లయెపుట్టుఁగాని బ
ల్విడిఁ దలపంగ నెయ్యెడల ♦ లేడిజనించునె రాకొమారకా.

వత్సా! వేఁటతమకంబుచే మైమఱచి శరీరక్లేశంబులు గణింపకయు నిరర్గళభుజార్గళ విజృంభణోత్సాహంబతిశయిల్ల నుపవనవిహారంబులీల నీభయదకాంతారంబునం గ్రిమ్మరుచుంటివి. నీవతిశ్రాంతుండవైతివి కాఁబోలు. ఇంచుకవడి నీవటవృక్షమునక్రింద విశ్రమించి పిమ్మట పునర్విజృంభణంబునకు మొనయుట లగ్గుకదా.

సుధా-స్వామీ! దుప్పుల నొకజింక నాహృదయముఁ దగ్గయు నాకర్షించుచున్నయది. దాని నాధనస్సున కాఖరుకబళంబుగ నర్పించివచ్చెద.

సన్యా-మంచిది జింకవేఁటలో నేకదా వేఁటపటుత్వము పూర్ణముగాఁ బ్రకటీకృతమయ్యెడు.

ధీరా- మిత్రమా!

తే. గీ సంజకెంజాయ లెంతయు ♦ జానుమీఱె
పక్షులన్నియుఁ దమయిక్క ♦ పట్లఁ జేరె
క్రూరవనసత్వములుతమ ♦ గుహలవిడి వె
తమకమడఁగింపఁ గొమిత్రాక ♦ తరలిపొమ్ము.

ఇదియునుగాక,

చ. మఱచితె తెంద్రియోనలఁ గు • సూరకసాయము వేళకింటికిన్
మఱువకరమ్మటంచుఁబలు • మారు ప్రియోక్తుల బుజ్జగించుచున్
గఱపినమొకాదె పంపెనిను • గాననసీమను వేఁటలాడనా
తఱిగడవంగఁ జొచ్చె నిఁక • తాళుము పోదము రమ్ము వీటికిన్.

సుధా- సఖా! విశారదా! చూడుము.

చ. చెవులను నిక్కఁబెట్టుచును • జేతికిఁజిక్కినయట్లు పాయుచున్
వివిధగతుల్ జరించుచును • భీతిలిజూచుచు చంగుచంగునన్
దవుదవు దాటుచుండు హరి • ణంబున కెంతయు నాదు చేవ నా
చవిఁ దెలియంగఁ జేసెదను • శాతశరంబులఁ జూడుమిత్తఱిన్,

(అని యాహరిణంబు వెంటఁబరుగిడుచున్నాఁడు)

విశా- సఖా! సఖా! సుధాకరా! నిలువుము (అని కూడ ముట్టిపట్టుకొని.)

ఉ. వారకదుష్టసత్త్వములు • వావిరిఁ గ్రుమ్మరుచుండె కెంపుసొం
పారెడు పశ్చిమంబునఁ గు • జానలిపచ్చని కాంతితోడబం
గారపునీరుఁ బోసిన చొ • కాటపురీతి వెలుంగుచుండె వెం
పూరఁగఁ బోకుమస్తగిరి • నొందెను కంజహితుండు చూడుమీ.

సుధా- మిత్రమా! వెంటనే మగలివచ్చెదను- అదిగో జింక తిరుగ సమీపమునకే వచ్చి యున్నది. (అని మరల పరుగిడుచున్నాఁడు.)

విశా- అన్నా! రాజునకు వేఁటయందు మంకెంత కధికమగుచున్నయది. ఇంక నెట్లోగదా. నేనును నాని వెంబడినే పోయెద.

(అని విశారదుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

సన్న్యా- అహో! విశారదునిఁ గూడ లోఁబఱచుకొని పదభ్రష్టునిఁ జేసి ముందని పిలిచినదా. ఇంక నాప్రయత్నము క్రమముగా నెరవేరెను. అయిన నేనొక్క యుపాయమును బన్నెద. ఆఁ! అదిగో సుధాకరుండలసి యొక చెట్టుక్రిందఁ గూర్చుండి యున్నాఁడు. (అని నిష్క్రమించుచున్నాఁడు)

సుధా- (స్వగతము) అన్నా! నేనెంతగురిగా తరిమిన నాహరిణంబును మరణంబునొందింపఁజాలనైతిని కదా. అహాహా! ఏమిదానిపదలాఘవప్రభావము. పాంథులను

దక్షు- ఓహో! యోధవరులారా! శాంతింపుఁడు, శాంతింపుఁడు అన్నన్నా! ఎంతయుప
ద్రవము తటస్థించెను! నాపట్టిగాఢమూర్ఛాపరవశురాలైయున్నయది. వీరందరు
దారుణ రణోత్సాహులై విజృంభించుచున్నారు. ఇంక నెట్లోగదా. (అనిసన్నిహి
తవస్త్రులగు చెలికత్తెయలతో) ఓపుణ్యాంగనలారా! మీరలీకోమలి నెత్తికొ
నిపోయి యంతిపురంబున శయనింపఁజేసి.

శా. అలరులపుప్పొడుల్విరచి ♦ నట్టిమనోహరహంసతూలికా
తలమునఁబండఁజేసి విరి ♦ దమ్ములవీచుచు పైహిమాంబువుల్
జిలుకుచు మేనచందనము ♦ జెన్నుగఁబూయుచు చెంతఁజేరి రం
జిలు మృదులంపుపల్కులను ♦ జెప్పుచు జేయుఁడు శైత్యసేవలన్

దమనా! నీవుకూడ వీరివెంటనేగి తగుచికిత్సలొనరింపుమండు గా.

దమ- చిత్తము. చిత్తము. (అని చెలికత్తెయలుదాను రోహిణి నెత్తుకొని నిష్క్రమింపు
చున్నారు)

(అంత గగనంబునుండి యొకధ్వని)

గంధ- ఓహో దుర్మదోపగ్రులగురాజాధములారా! ఏలవీరిట్లు నిష్కారణము సమర
సన్నాహులై కలగుండుపడియెదరు? శాంతింపుఁడు: శాంతింపుఁడు. ఓ దక్ష
మహీధవా!

ఉ. పూర్వభవంబునందుబహు ♦ పుణ్యముఁజేసెపో నృపాల వీరి నీ
యుర్విఁజరింపమన్ గని మ ♦ హోజ్జ్వలతేజముకోటుజెంటగం
ధర్వులమేము వీరినొక ♦ తట్టునఁజేర్చి పరస్పరంబుదృ
క్పర్వములౌనటుల్సలుపఁ ♦ బాయనిమోహముఁజెందికొండొరుల్.

క. కావునశంకింపకనీ,
భావజరూపునకునీదు ♦ పట్టినొసఁగిప్పు
డ్వీవర సల్పుమువేగమె,
వైవాహికశుభమువీరు ♦ వర్ధిలుమురిలన్.

(అని యంతర్థానము జేయుచున్నారు.)

దక్షు- ఆహాహా! సభ్యులారా! వింటిరా గంధర్వవరుల పలుకులు? దేవతాప్రేరితంబ
గు నీకార్యం బవశ్యకర్తవ్యంబని తోఁచెను. మీయభిప్రాయమేమి

